# విశాలాంధ్ర కృష్ణా జిల్లా

## 100 శాతం చెత్త సేకరణకు చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ :** నగరంలో 100 శాతం నివాల నుంచే చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. తూర్పునియోజక వర్గం 12వ డివిజన్‌లోని ట్రెజరీ ఎంప్లాయిస్ కాలనీ, 14వ డివిజన్‌లోని కరెన్సీనగర్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలోని ప్రధాన, అంతర్గత రోడ్లలో పారిశుధ్య నిర్వహణ విధానం, సైడ్ డ్రెయిన్స్‌లో మురుగునీటి పారుదల విధానం, పారిశుధ్య కార్మికుల నిర్వహిస్తోన్న విధులను పర్యవేక్షించి మస్తరు విధానాన్ని పరిశీలించారు. డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణలో డోర్ టు డోర్ చెత్త సేకరణ తీరును అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన వీధుల్లో రోడ్లు శుభ్రపర్చటం పూర్తి అయిన వెంటనే అంతర్గత రోడ్లు శుభ్రపర్చి 100 శాతం నివాసాల నుండి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు. డివిజన్‌లో మంచినీటి సరఫరా విధానంలో వాటర్ పైప్‌లైన్ లీకేజిలు లేకుండా చూడాలని, యుజీడీలో మురుగునీటి పారుదలలో ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కార్పొరేటర్ పీ.శివసాయిప్రసాద్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.రత్నావళి, ఏఎంహెచ్‌వో ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ ఇనస్పెక్టర్లు, పాల్గొన్నారు.

# సమస్యలకు నెలవు ఎస్సీ హాస్టళ్లు!

### విద్యార్థులకు అందని కాస్మోటిక్స్, మెనూ బిల్లులు
### 10 నెలలుగా ఎదురుచూస్తున్న విద్యార్థులు, హాస్టల్ అధికారులు

**విశాలాంధ్ర-కూచిపూడి :** కృష్ణాజిల్లాలోని ఉయ్యూరు డివిజను సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర, బాలికల ప్రభుత్వ వసతి గృహాలలో 10 నెలలుగా మెనూకు సంబంధించిన బిల్లులు, కాస్మొటిక్స్ చార్జీలు, బాలురు క్రాపు(బార్బర్) వేయిచుకొంటున్న చార్జీలు రాకపోవడంతో అటు హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఇటు విద్యార్థులు ఇబ్బందులు పాలవుతున్నారు. ఈ నెలాఖరుతో పాఠశాలలకు సెలవులు ఇచ్చే అవకాశాలు ఉండడంతో అప్పటికైనా వస్తాయా? అనే అనుమానాలను ఆయా వసతి గృహాల విద్యార్థుల తల్లిదండ్రులు వెల్లడి చేస్తున్నారు. గతంలో అవినిగడ్డ డివిజన్లో ఉండే పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ ఎస్సీ బాలురు ఎస్సీ బాలికల హాస్టల్, కూచిపూడి ఎస్సి హాస్టల్ బాలిక, అవనిగడ్డ నియోజకవర్గంలోని శ్రీకాకుళం (ఘంటసాల మండలం) ఎస్సీ బాలికల హాస్టల్లను, పెనమలూరు నియోజకవర్గంలోని పెనమలూరులోని బాలుర హాస్టల్, గొడవర్రులోని బాలికల హాస్టల్, ఈడుపుగల్లులోని కాలేజీ హాస్టల్‌లతో కలిపి ఉయ్యూరు డివిజన్‌గా గత ఏడాది జూన్.నెలలో కొత్తగా ఏర్పాటు చేశారు. అయితే అప్పటినుంచి బడ్జెట్లో నిధులు కేటాయించినా డిడిఓ, (డ్రాయింగ్ డిస్ట్రిబ్యూటింగ్ ఆఫీసర్) కోడ్ రాలేదనే సాకుతో ప్రభుత్వం నుంచి కాస్మోటిక్ చార్జీలు గాని, మెనూ బిల్లులు కాని నేటికీ విడుదల కాలేదు. 3, 4 తరగతుల విద్యార్థులకు నెలకువెయ్యి రూపాయలు చొప్పున, 5 నుంచి 10 తరగతి విద్యార్థులకు రూ.1250 చొప్పున, కళాశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకి రూ.1400 చొప్పున మెనూ చార్జీలు చెల్లించాల్సింది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో డీడీఓ పవర్ ఏఎస్ డబ్ల్యూఓకు వచ్చినా ఫలితం నిరుపయోగంగానే మారింది. ఆ సమయంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తమ హాస్టల్స్ లోగల విద్యార్థుల హాజరుతో కూడిన బిల్లులు తయారుచేసి హాస్టల్ అధికారులు తమ ఎస్‌డబ్ల్యూఓ (ఉయ్యూరు)ద్వారా ఉయ్యూరు సబ్ ట్రెజరీ కార్యాలయానికి అందజేశారు. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో బిల్లులు మంజూరు కాలేదు. అదే సమయంలో వచ్చిన నిధులు కూడా మురిగిపోయినట్లు సమాచారం. దీనితో ఈ సమస్య ప్రస్తుతానికి కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న స్థితిలో ఉండటంతో గత పది నెలలుగా ఉన్న సమస్య సమస్యగానే మిగిలిపోయింది. ఏప్రిల్ నుంచి 2023-24ఆర్థిక సంవత్సరం ప్రారంభ కావడంతో బడ్జెట్లో నిధులు మంజూరై రావాల్సి ఉంటుందని సమాచారం. ఈ దశలో విద్యార్థుల సంఖ్యను బట్టి హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు లక్షలలోనే బిల్లులు రావాల్సి ఉంటుందని తెలిసింది. బడ్జెట్ కేటాయిస్తే కాస్మాటిక్స్ చార్జీలు ఒక్కొక్క విద్యార్థికి నెలకు రూ.155, బాలురకైతే క్రాఫ్ట్ చార్జీలు ఒక్కొక్కరికి రూ.30 చొప్పునవిద్యార్థుల బ్యాంక్ ఖాతాలో జమపడే అవకాశాలు ఉన్నాయి. హాస్టల్లో పిల్లలు తమ తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులు ద్వారా కాస్మోటిక్స్.కొనుగోలు చేసుకోవడంతో ఆ డబ్బులను బ్యాంకులలో పిల్లల ఖాతాలో దోమ పడతాయని అధికారులు వెల్లడించారు. డబ్బులు తమ పిల్లల ఖాతాలకు దొంగ పడతాయా పడవ అనే అనుమానాలను తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో గతి పది నెలలుగా కిరాణా షాపులలో, కూరగాయల దుకాణాలలో అప్పులు చేసి తీసుకువచ్చిన సరుకు సరుకుల తాలూకు బిల్లులు చెల్లించకపోవడంతో హాస్టల్ అధికారులు వ్యాపారస్తులు దగ్గర నుంచి ఒత్తిడినిఎదుర్కొంటున్నట్లు తెలిసింది. ఉయ్యూరు డివిజన్లోని హాస్టల్స్ లో గల విద్యార్థిని విద్యార్థుల సంఖ్య వివరాలివే... మొవ్వబాలుర హాస్టల్లో 80 మంది, బాలికల హాస్టల్‌లో 74 మంది, కూచిపూడి బాలికల హాస్టల్‌లో 33 మంది, శ్రీకాకుళం బాలికల హాస్టల్‌లో 45 మంది, పెనమలూరులో బాలుర హాస్టల్ లో 48 మంది, గొడవర్రు బాలికల హాస్టల్‌లో 40 మంది, ఈడుపుగల్లులోని కాలేజీ హాస్టల్ లో 12 మంది ఉన్నారు. కాలేజీలో పరీక్షలు అయిపోవడంతో గత నెల నుంచి విద్యార్థులుతమ ఇళ్లకు వారం వెళ్ళిపోయారు. అలాగే ఈనెల 18 వ తారీకుతో 10వ తరగతి పిల్లల పబ్లిక్ పరీక్షలు ముగియడంతో వారు కూడాతమ ఇళ్లకు వెళ్లిపోతారు. ఈ దశలో బిల్లుల కోసం ఎదురుచూపులతో హాస్టల్స్ అధికారులు నిరీక్షిస్తున్నారు.

# కాలుష్యకోరల్లో విస్సన్నపేట

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** "గ్రామంలోని చెత్త మొత్తం తొలగించి గ్రామానికి దూరంగా తరలించాలి. ఈ చెత్తను ఎరువుగా మార్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ఇందుకు కేంద్రం, రాష్ట్రం పెద్దఎత్తున నిధులు వెచ్చించి, కల్పిస్తున్న వాహనాలు, ఇతర సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి. స్వచ్ఛసంకల్పమే మా లక్ష్యం." ఇది గత కొంతకాలంగా పాలకులు రూ.కోట్లు వెచ్చించి చేస్తున్న ప్రచార ఆర్భాటం. క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నమైన తీరు విస్సన్నపేటలో అమలవుతోంది. పంచాయతీ సిబ్బంది తీరుతో ప్రధాన కూడలి, సమీపంలోని ప్రాంతాల వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్న అధికా రులు, ప్రజాప్రతినిధుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తిరువూరు నియోజకవర్గంలోనే అతిపెద్ద పంచాయతీగా ఉన్న విస్సన్నపేట పంచాయతీ ఉంది. ఇక్కడ ప్రతిరోజూ సుమారు పది టన్నుల చెత్తను పారిశుధ్య సిబ్బంది రహదారుల నుంచి సేకరిస్తున్నారు. యావత్ గ్రామం నుంచి సేకరించిన చెత్తను గ్రామానికి ఒకవైపు సుమారు రూ.50లక్షల వ్యయంతో నిర్మించిన చెత్తశుద్ధి ప్లాంటుకు, లేదా మరోవైపు గ్రామానికి దూరంగా డంపింగ్‌యార్డు కోసం సేకరించిన స్థలానికి తరలించాల్సి ఉంది. ఇందుకు విరుద్ధంగా ఊరంతా తిరిగి సేకరించిన ట్రాక్టర్ల కొద్దీ చెత్తను గ్రామకూడలిలోని బస్టాండ్‌కు సమీపంలో ఉన్న వీరేశలింగం చెరువు, ఆర్టీసీ అదనపు స్థలంలోకి తరలిస్తున్నారు. దీంతో ఇక్కడ పందులు, కుక్కలు, కోతులు, దోమల బెడద పెరిగి, గ్రామస్తులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఎలాగోలా జీవిస్తున్న ప్రజలను మరింత అవస్థకు గురి చేసేలా రోజు విడిచి రోజు ఇక్కడ పోగైన చెత్తకు నిప్పంటిస్తున్నారు. ఈ ప్రాంతం మొత్తం పొగబారి జనసంచారం ప్రశ్నార్థకమవుతోంది. కూడలిలో జనం, బస్టాండ్‌లో రాకపోకలు సాగించేవారితోపాటు ఈ ప్రాంతంలో నివసించేవారంతా వివిధ అనారోగ్య సమస్యలకు గురవుతున్నట్లు వాపోతున్నారు. ఇక్కడికి సమీపంలోనే మూడు మండలాల రోగులు చికిత్సలకు ఆధారపడే ప్రభుత్వాసుపత్రితోపాటు, మరికొన్ని ప్రైవేటు వైద్యశాలలు కూడా ఉండటంతో రోగుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. కొన్ని సందర్భాల్లో రద్దీగా ఉండే కూడలిలో వాహనాలు సైతం కనిపించని రీతిలో పొగ అలముకుంటున్నట్లు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు ఇకనైనా చర్యలు తీసుకుని, తమను కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

### డంపింగ్‌యార్డుకు స్థలం సేకరణ

ప్రభుత్వం డంపింగ్‌యార్డు ఏర్పాటుకు స్థలం సమకూర్చిందని, త్వరలో చెత్తను అక్కడికి తరలించే ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తను పారిశుధ్య సిబ్బంది దగ్ధం చేయటంలేదని తెలిపారు.
**-బీఎస్ఎస్.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి**

## పీఎంశ్రీ పథకానికి 'ఏకేటీపీ', మోటూరు గురుకుల పాఠశాలలు ఎంపిక

**విశాలాంధ్ర-గుడివాడ :** దేశవ్యాప్తంగా రూ.20వేల కోట్లతో 14500 పాఠశాలల్లో చేపట్టిన ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా( పీఎంశ్రీ )(2023-24) పథకానికి గుడివాడలోని ఏకెటిపి మున్సిపల్ బాలికోన్నత పాఠశాల. మోటూరులోని డా.బి.ఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు కంద్ర విద్యా శాఖ విడుదల చేసిన మొదటి ఫేజ్‌లో ఎంపికయ్యాయి. జాతీయ విద్యా విధానాన్ని అమలు పరచడానికి ఈ పాఠశాలలు వేదికగా మారుతాయి. 2021-22 యూ - డైస్ లెక్కలు ప్రకారం ప్రాథమికంగా పాఠశాలలు ఎంపిక జరిగింది. ఎంపికైన పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు కేటాయిస్తుంది. డిజిటల్ బోధన, ప్రయోగశాలలు, లైబ్రరీ, స్పోర్ట్స్ ఎక్విప్మెంట్, ఆర్ట్ రూమ్, ఉపాధ్యాయులకు శిక్షణతో పాటు ఐదేళ్ల వరకు ఆర్థిక మరియు సాంకేతిక సహకారం అందిస్తారు. ఈ పథకం ద్వారా ఈ పాఠశాలలో కార్పొరేట్ తరహాలో అన్ని సౌకర్యాలతో విద్య అందుబాటులోకి వస్తుంది. అలాగే పాఠశాలలు సేంద్రియ జీవనశైలిని ఏకీకృతం చేయడంతో వీటిని హరిత పాఠశాలలుగా రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది.

## చలివేంద్రం ప్రారంభం

**విశాలాంధ్ర-గుడివాడ :** వేసవి సీజన్ లో ప్రజల ఆరోగ్య సంరక్షణకు యలవర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాల నిర్వహణకు రూపకల్పన చేస్తున్నామని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ సెంటర్ లో యలవర్తి సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా బాటసారులకు ఉచిత మజ్జిగ పంపిణీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యలవర్తి యువసేన కన్వీనర్ మిక్కిలినేని రమేష్, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణారావు, శొంఠి రామకృష్ణ, టిడిపి నేతలు వద్దాది నాగరాజు, భవాని, యలవర్తి సేన సభ్యులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రం ఏర్పాటు

**విశాలాంధ్ర-గుడివాడ :** ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో భాగంగా ఏలూరు రోడ్డులోని వెంకటేశ్వర రెస్ట్ హౌం వద్ద టిడిపి నాయకుడు గుత్తా చంటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని మంగళవారం వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో భాగంగా మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన టిడిపి నేత చంటిను రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గద్దం ప్రకాష్ దాస్, అడుసుమిల్లి లక్ష్మణరావు, కొడాలి రాజా తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో హైలైఫ్ బ్రైడ్స్ ప్రదర్శన ప్రారంభం

**విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) :** నగరంలోని నోవోటల్ లో హై లైఫ్ బ్రైడ్స్ ప్రదర్శన మంగళవారం ప్రారంభమైంది.నటి కామాక్షి బాస్కర మిస్ తెలంగాణా 2020 ఊర్మిల చౌహాన్ వాద్య అగర్వాల్, టాప్ మోడల్స్, ఫ్యాషన్ ఇన్ఫ్లుయెన్సర్లు, ఫ్యాషన్ ప్రియులు ఈ డిజైనర్ వెడ్డింగ్ వేర్ను హై లైవ్ బ్రైడ్స్ ప్రారభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హై లైఫ్ ఎగ్జిబిషన్స్ ఎండీ - సీఈఓ, హై లైఫ్ బ్రైడ్స్ చీఫ్ ఆర్గనైజర్ అబి.పి. డొమినిక్ మాట్లాడుతూ "అతిపెద్ద ఎగ్జిబిషన్లలో హై లైఫ్ బ్రైడ్స్ ఒకటి వెడ్డింగ్ ఫ్యాషన్స్, జ్యువెలరీ, బ్రైడల్ ఫ్యాషన్ అవసరాలతో పాటుగా ఫ్యాషన్, లైఫ్ స్టైల్ ఉత్పత్తులు ప్రదర్శించనున్నామన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఎక్స్ జీన్ వెడ్డింగ్, బైడల్ ఫ్యాషన్, లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ 18 ఏప్రిల్ 2023 నుంచి 20 ఏప్రిల్ 2023 వరకూ విజయవాడలోని నొవొటెల్ వరుణ్ హెూటల్ వద్ద జరుగనుందనీ వివరించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**విశాలాంధ్ర-విజయవాడ :** సూర్యారావు పేట సెక్షన్, చుట్టుగుంట సబ్‌స్టేషన్ 11 కేవీ చుట్టుగుంట ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్లు మరమత్తులు, నిర్వహణ నిమిత్తం 19వ తేది బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ నిలిపివేయటం జరుగుతుందని విజయవాడ టౌన్ ఏపీసీపీడీసీయల్ కార్యనిర్వాహక ఇంజనీర్ బి.వి.సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**నిలిపివేసే ప్రదేశాలు:**

చుట్టుగుంట సిగ్నల్ ఏరియా, పాత ఏడవ టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్, మాసల వీరన్న వీధి, మారుతీ నగర్ ఏలూరురోడ్డు కొండ వైపు , కోకా కోల వీధి, మేయర్ వీధి, ఎం యస్ ఆర్ వీధి, కాకతీయ కాలేజ్ రోడ్, భగత్ సింగ్ రోడ్, వెంకటస్వామి వీధి, మొయిన్ అలీ బేగ్ స్ట్రీట్, మాచవరం మసీదు స్ట్రీట్, జమిందారు వీధి, సుంకర వారి వీధి, లలితమ్మ వీధి, మారుతీ నగర్ మరియు మాచవరం కొండ ప్రాంతం ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందని పేర్కొన్నారు.

ఆ ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే మొఘలరాజపురం సెక్షన్, మహాత్మా గాంధీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం, 11కేవీ శివగిరి ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు మెయింటినెన్స్ నిమిత్తం ఈ క్రింది తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.ఆ ప్రాంత విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. విద్యుత్ సరఫరా నిలిపి వేయు ప్రాంతములు :-గుమ్మిడి వారి వీధి, శివాలయం వీధి, గుమ్మడి తోట, బోయపాటి మాధవరావు వీధి, బందెలదొడ్డి, చర్చి ఏరియా, కమిలి బాబా ఆశ్రమం ఏరియా, శివగిరి తదితర ప్రాంతాలు.

## నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.11 వేల 440 జరిమానా

**విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ :** నగర వీధుల్లో విచ్చలవిడిగా పందులు, పశువులను వదిలి నిబంధనలు అతిక్రమిస్తున్న వాటి యజమానులపైన, నగరంలో రోడ్లుపై చెత్త, చెదారం పడవేస్తున్న వారిపైన, ట్రేడింగ్ లైసెన్సు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై నగరపాలకసంస్థ అధికారులు నమోదు చేసిన కేసుల విచారణలో నేరం రుజువు కావటంతో కారకులపై మొబైల్ కోర్టు న్యాయమూర్తి యు.రామ్మోహన్ రూ.11 వేల 440 జరిమానా విధించారు. ప్రతి మంగళవారం జరిగే మొబైల్ కోర్టులో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి యు.రామ్మోహన్ మంగళవారం సర్కిల్-3 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. సర్కిల్-3కు చెందిన శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 24 మందిపై కేసులు నమోదు చేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు. ఈ కేసులను విచారించిన న్యాయమూర్తి నేరం రుజువు కావటంతో వారికి అపరాద రుసుం విదించారు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-3 ఎం.క్రిష్ణ, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## నాగులపాటి కుటుంబానికి ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-కూచిపూడి :** మొవ్వ మండలం అవురిపూడి పిఎసిఎస్‌లో సంఘ సభ్యునిగా ఉన్న నాగులపాటి వెంకటేశ్వరరావు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు మంగళవారం మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలోఆ సొసైటీ చైర్ పర్సన్ కుక్కల శ్రీనివాసరావు తోపాటు సభ్యులు వై. తారక బ్రహ్మం, వై సత్యనాంచారమ్మ, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ టీచర్ కు సన్మానం

**విశాలాంధ్ర-కూచిపూడి :** ఈనెల 1వ తేదీన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ప్రవీణ్ ప్రకాష్ తో అభినందన పొందిన మొవ్వ శ్రీ మండవకనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు దాసి కోటేశ్వరరావును జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెరా సుల్తానా ఘనంగా సత్కరించారు.ఈ విషయాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకట శ్రీధర్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈమెతో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శులు మహమ్మద్ మోమిన్, ఉమర్ అలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత దాసి కోటేశ్వరరావు ను సహచర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు అభినందించాయి.

## 21 నుంచి ఎన్‌టిఆర్ శతజయంతి నాటకోత్సవాలు

**విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ :** తపస్వి కల్చరల్ ఆర్ట్స్, ఎస్ వి ఆర్ కళాకేంద్రం,కొడాలి బ్రదర్స్ సంయుక్త నిర్వహణలో ఈనెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు హనుమంతరాయ గ్రంథాలయం హాలులో ఎన్ టి ఆర్ శతజయంతి నాటకోత్సవములు,ఉభయ తెలుగు రాష్ట్రాల 7వ ఆహ్వాన నాటకోత్సవములు నిర్వహిస్తున్నట్లు తపస్వి సంస్థ అధ్యక్షులు డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్తా తెలిపారు. మంగళవారం ఉదయం గాంధీనగరం లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజులు సాయంత్రం 6:30 కు సభా కార్యక్రమముంటుందని తదుపరి రోజుకు రెండు నాటికలు చొప్పున ప్రదర్శితమవుతాయని తెలిపారు.

## సహజ పానీయాలతో ఆరోగ్యానికి మేలు

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** సహజ పానీయాలతో ఆరోగ్యానికి మేలు చేకూరుతుం దని జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి కె.రామారావు సూచించారు. పుట్రేల జడ్పీ ఉన్నత పాఠశాలలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, శీతల పానీయాలతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శీతల పానీయాలు, ముఖ్యంగా కార్పొరేట్ సంస్థలు విక్రయించే పానీయాలతో ఆరోగ్య పరిరక్షణ సమకూరకపోగా, అనారోగ్యం తలెత్తుతుందన్నారు. చల్లని కుండ నీరు, కొబ్బరి నీళ్లతో శరీరానికి అవసరమైన శక్తి సమకూరుతుందని వివరించారు. చక్కెర, ఉప్పుతో సహజసిద్ధంగా ఓఆర్ఎస్ ద్రావణం రూపొందించుకునే విధానాలు తెలిపారు. కార్యక్రమంలో జవివే జిల్లా నాయకుడు ఎల్.గంగాధర్, పాఠశాల హెచ్ఎం జయకుమార్, వ్యాయామోపాధ్యాయుడు ఎం.రమేష్ తదితరులు ప్రసంగించారు.

## ఇఫ్తార్ విందులో వర్ల

**విశాలాంధ్ర-పెదపారుపూడి :** మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో ముస్లిం సోదరులు ప్రత్యేకంగా రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసుకున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ముఖ్య అతిథిగా పాల్గొని ఆ మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు అయిన పిదప ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, నాయకులు కలపాల కిషోర్, కూచిపూడి సుబ్బయ్య, మత పెద్దలు షేక్ బాజీ, కాజా, జిలాని, అల్లా బక్షి, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**

It is hereby informed to the General Public and Business People That I
**Mr.Sri Ram Nadh Mandali**
CEO/Founder Director of
ALKOLOCKS / EVSOLR / BSCOUT MASK / LIPONGROUP
Baild Auto Technolgies Private Limited
Mr.Sri Ram Nadh Mandali CEO/Founder of the above mentioned companies/ startups I do hereby informing in general notice that, I have register the trade Mark 1999,Registration Application No-5652500
Trademark name:- "ALKHOLOCKS" those who are using my Trademark without the Knowledge of the owner, they were liable to prosecuted under intellectual Property law

**IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA**
E.P.No. 980/2019 IN A.O.P. No.2805/2017
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory
**- DHR/Claimant**
Vs
1. Mendala Rambabu
2. Jalasutram Venkateswara Rao
**- JDR/Respondents**
**NOTICE TO JDR NO.1/ RESPONDENT**
**Jalasutram Venkateswara Rao, S/o. Venkateswarlu,** H. No. 3-1-72/2, R R Nagar, Kabela Center, Vijayawada - 520001.
Take Notice that the above Execution Petition filed by the DHR/Claimant praying orders against JDR2. The same is posted to **24-04-2023** for your appearance on that day you should attend the court in person or through an advocate at **10.30 A.M.** failing which the matter will be decided in your absence by the Hon'ble Court.
(By order of the Hon'ble Court)
**SK Abdul Azeem,** Advocate,
D. No: 54-4-22, 3rd Cross Road, Jawahar Auto Nagar, Vijayawada, Andhra Pradesh - 520007.
Mail ID: azeemllb@gmail.com

**IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA**
E.P.No. 830/2019 IN A.O.P. No.139/2018
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory
**- DHR/Claimant**
Vs
1. Ravi Kumar Nandru
2. Moguluri Nani **- JDR/Respondents**
**NOTICE TO JDR NO.1/ RESPONDENT**
**Ravi Kumar Nandru, S/o. Venkateswarlu,** D. No. 6-101, Kethanakonda (PO), Ibrahimpatnam Mandal - 521456.
**Nani Moguluri, S/o. Swamy,** D. No. 3-5, Kethanakonda (PO), Ibrahimpatnam Mandal - 521456.
Take Notice that the above Execution Petition filed by the DHR/Claimant praying orders against JDR. The same is posted to **20-04-2023** for your appearance on that day you should attend the court in person or through an advocate at **10.30 A.M.** failing which the matter will be decided in your absence by the Hon'ble Court.
(By order of the Hon'ble Court)
**SK Abdul Azeem,** Advocate,
D. No: 54-4-22, 3rd Cross Road, Jawahar Auto Nagar, Vijayawada, Andhra Pradesh - 520007.
Mail ID: azeemllb@gmail.com

**IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA**
E.P.No. 290/2019 IN A.O.P. No.2801/2017
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory
**- DHR/Claimant**
Vs
1. Jatipiti Nageswara Rao
2. Muddangula Ravi
**- JDR/Respondents**
**NOTICE TO JDR NO.1/ RESPONDENT**
**Nageswara Rao Jatipiti, S/o. Edukondalu,** D. No. 37-170/1, Sramika Nagar, Opp. Anjaneya Swamy Temple, Kondapalli, Ibrahimpatnam - 521228.
**Muddangula Ravi, S/o. Balaram,** H. No. 5-66, Kachavaram, Donabanda, Ibrahimpatnam - 521456.
Take Notice that the above Execution Petition filed by the DHR/Claimant praying orders against JDR. The same is posted to **20-04-2023** for your appearance on that day you should attend the court in person or through an advocate at **10.30 A.M.** failing which the matter will be decided in your absence by the Hon'ble Court.
(By order of the Hon'ble Court)
**SK Abdul Azeem,** Advocate,
D. No: 54-4-22, 3rd Cross Road, Jawahar Auto Nagar, Vijayawada, Andhra Pradesh - 520007.
Mail ID: azeemllb@gmail.com

**IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA**
E.P.No. 1497/2019 IN A.O.P. No.604/2011
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory
**- DHR/Claimant**
Vs
1. Gondhi Suresh
2. Edlapalli Rajendra Prasad
**- JDR/Respondents**
**NOTICE TO JDR NO.1/ RESPONDENT**
**Gondhi Suresh, S/o. Rama Rao,** D. No. 1/12, Main Road, Chilikuru (PO), Ibrahimpatnam (MDL) - 521456.
**Edlapalli Rajendra Prasad, S/o. Venkateswara Rao,** D. No. 1-133A, Paritala (PO), Kanchikacherla (MDL) - 521180.
Take Notice that the above Execution Petition filed by the DHR/Claimant praying orders against JDR. The same is posted to **21-04-2023** for your appearance on that day you should attend the court in person or through an advocate at **10.30 A.M.** failing which the matter will be decided in your absence by the Hon'ble Court.
(By order of the Hon'ble Court)
**SK Abdul Azeem,** Advocate,
D. No: 54-4-22, 3rd Cross Road, Jawahar Auto Nagar, Vijayawada, Andhra Pradesh - 520007.
Mail ID: azeemllb@gmail.com

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

# దేశాన్ని కాపాడుకోవడానికి...
# బీజేపీ గద్దె దించడమే ఏకైక మార్గం

-సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

**విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం:** ప్రపంచమంతా కొనియాడుతున్న భారత రాజ్యాంగాన్ని కరుడుగట్టిన మతోన్మాదంతో, మనువాద ఆత్మ ప్రబోధంతో సమూలంగా సమాధి చేసి, లౌకిక ప్రజాస్వామ్యాన్ని మంట కలిపి, నిరంకుశ పాలన చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించి మన దేశాన్ని కాపాడుకోవాల్సిన అనివార్యత భారత ప్రజలపై పడిందని, అదే ప్రజలకు ఉన్న ఏకైక మార్గమని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. కేంద్ర పాలన నుండి **'బీజేపీని తరిమికొడదాం-దేశాన్ని కాపాడుకుందాం'** అనే నినాదంతో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరి కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ బీజేపీ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తరువాత తన నిజస్వరూపమైన మతోన్మాద విష పంజాలను ఝళిపించి, ఫాసిస్టు నియంత పోకడలను సాగిస్తుందని ఆరోపించారు. మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ, ఆదాని లాంటి కార్పొరేట్లకు దారాధత్తం చేసి దేశ ప్రజలను భిక్షాటకులుగా తయారు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. తెలుగు ప్రజలు వీరోచితంగా పోరాటం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును కూడా ప్రైవేటుపరం చేసి, పోలవరం వంటి బహుళార్థక ప్రాజెక్టుకు నిధులు కేటాయించక పోవటం అత్యంత దారుణం అన్నారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కిమ్మనకుండా మౌనం వహించటం మరింత దారుణం అన్నారు. ఈ అనివార్య పరిస్థితులలో ప్రజలే మేల్కొని బీజేపీని గద్దె దించడానికి కంకణ బద్ధులై, ఏకొన్ముఖంగా మన దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమే ఏకైక మార్గమని కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రచార భేరి కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం వీధులలో ప్రచారం ద్వారా కరపత్రాలను పంచుతూ, నిర్వహించారు. సీపీఐ, ఏఐటీయూసీ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార భేరి కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వరరావు, మండల ఏఐటీయూసీ నాయకులు జి. రాము, పిల్లి శివయ్య, మధుసూదన్ రావు, సుబ్బారావు, జోజి, విజయ్ కుమార్, నాగరాజు, విజయ్, అబ్రహం, షేక్ అజీమ్, తదితరులు నాయకత్వం వహించారు.

## ప్రజలపై భారాలు మోపటమే ప్రభుత్వాల లక్ష్యమా?

**విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) :** ప్రజలపై భారాలు మోపటమే లక్ష్యంగా మోదీ జగన్ ప్రభుత్వాలు పని చేస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల పెన్మెత్స దుర్గాభవాని ఆరోపించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరశిస్తూ మోడీకి హఠావోదేశ్ కి బచావో నినాదంతో ప్రచార భేరీ కార్యక్రమం 5వ రోజు సింగ్‌నగర్ కృష్ణా హోటల్ సెంటర్ వద్ద ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014 నుండి గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. మతోన్మాదులను రక్షించడా నికే బీజేపీ పని చేస్తుందని విమర్శించారు. పార్లమెంటులో 23 మంది ఎంపీలు వున్నా నరేంద్ర మోదీకి సీఎం జగన్ దాసోహం అయ్యాడన్నారు. దేశంలో ధరలు పెరగటానికి, ఆర్థిక సంక్షోభానికి బీజేపీయే కారణం అన్నారు. దేశ ప్రజలను ఐక్యం చేయడానికి, మహిళా సాధకారతకు, రక్షణకు చట్టాల రూపకల్పనలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారని వివరించారు. మన హక్కులు కాపాడుకోవ టానికి మనమంతా కంకణ బద్ధులై వుండాలని పిలుపుని చ్చారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కి 2లక్షల కోట్ల రూపాయలు పేదల ఖాతాల్లో వేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెపుతున్నారని దీని కోసం రూ.10 లక్షల కోట్లు అప్పు చేశారని వివరించారు. రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ పెట్టలేదు, ఒక్క కాలేజీ నిర్మించలేదు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయలేదన్నారు. మోదీ విధానాలను ముందుకు తీసుకెళ్లటమే దీనికి కారణం అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాల కోసమే మంచి విధానాలు వుంటే అందరూ బాగుంటారని హితవు పలికారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ మోదీని ఏపీ ప్రజలు క్షమించే పరిస్థితి లేదన్నారు. మోదీ ఆదేశాలతో జగన్ నీటి మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. మోదీ పాపాలు, జగన్‌కు శాపాలు అవుతాయని పేర్కొన్నారు. సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ 9 సంవత్సరాల అధికారంలో కేంద్రం, 4 సంవత్సరాల అధికారంలో రాష్ట్రం రెండూ ప్రజలపై భారాలు వేస్తున్నాయన్నారు. యువతని ఉద్యోగాలు ఇస్తానని మోసం చేస్తున్నారని ఈ పద్ధతి దేశానికి మంచిది కాదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, విమానయానం ప్రైవేటీకరణ చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్నారని చెప్పారు. సీపీఐ, సీపీఎం ప్రచార భేరీ 5వ రోజు 58, 59, 60, 37, 53 డివిజన్ల అధ్వర్యంలో సింగ్ నగర్ కృష్ణా హెూటల్ సెంటర్ లో ప్రారంభమై శివాలయం, మక్కా మసీదు మీదుగా, పీ అండ్ టీ కాలనీ, వడ్డీ రాజుల కాలనీ, లూనా సెంటర్, వాంబేకాలనీ, కాళేశ్వరరావు మార్కెటు, ఐరన్ సెంటర్, సామారంగ్ చౌక్, శంకర్ కేఫ్, రమణయ్య కూల్‌డ్రింగ్ షాపు, కోమలా విలాస్, నెహ్రూ బొమ్మ సెంటర్ ప్రాంతాల్లో కొనసాగింది. ముందుగా ప్రజానాట్య మండలి బృందం విప్లవ గీతాలు ఆలపించి పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచారు. ప్రచారభేరి పాదయాత్రలో పాల్గొన్న వారికి కమ్యూనిస్టు పార్టీ అభిమానులు ఆద్యంతం మజ్జిగ, పెరుగు అన్నం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, కేవీ భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, అప్పరబోతు రాము, తూనం వీరయ్య, కొడాలి ఆనందరావు, నాయకులు ఒర్సు భారతి, దోనేపూడి సూరిబాబు, దుగ్గిరాల సీతారావమ్మ, కొండపల్లి కృష్ణ, కాట్రగడ్డ వాసు, గాడు దుర్గా రావు, కుచ్చర్ల రామరాజు, గూడేల జనార్ధన్, చింతాడ పార్వతీ, తమ్మిన దుర్గ, దుర్గాసి రమణమ్మ, ఎఐఎస్ఎఫ్ సాయి కుమార్, కేఆర్ ఆంజనేయులు, కంది ఆది నారాయణ, పి రాణి, అయ్యప్ప, ఏఐవైఎఫ్ లంకా గోవిందరాజులు, ఎం.రవికు మార్, నత్తల లక్ష్మీనారాయణ, కొట్టు విజయలక్ష్మి, బి.ఝాన్సీలక్ష్మి, వియ్యపు కృష్ణరావు, సీపీఎం నాయకులు కె. శ్రీదేవి, కె.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని సాగనంపాలి

**విశాలాంధ్ర-నందిగామ:** రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీని సాగనంపాలి సీపీఐ, సీపీఎం ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా స్థానిక గాంధీ సెంటర్లో రాష్ట్రాన్ని ద్రోహం చేసిన బీజేపీని సాగనంపాలని నినాదంతో మంగళవారం ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు చుండూరు సుబ్బారావు, షేక్ సైజులు మాట్లాడుతూ రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం అంతా ఇంత కాదన్నారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా పోలవరం నిధులు రాజధాని నిర్మాణం రైల్వేజోన్ రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ ఇవన్నీ పార్లమెంట్ సాక్షిగా జరిగిన చట్టంలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఆయువు పట్టు లాంటి విశాఖ ఉక్కును అదానీకు జిందాల్కో మరో కార్పొరేట్ రాబందులకు కట్టబెట్టడానికి కేంద్రం కుట్ర చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దాసోహం ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కట్టా చామంతి, మన్నే అంజి, సీపీఎం నాయకులు చనుమూలు సైదులు గోపాల్ గోపి నాగరాజు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేటి ప్రచార భేరి కార్యక్రమం

**విశాలాంధ్ర-విజయవాడ :** దేశ కి బచావ్! మోదీ కీ హఠావో!! బీజేపీ నరేంద్రమోదీ ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 8 గంటలకు చుట్టుగుంట విశాలాంధ్ర 3, 5, 6, 7 డివిజన్‌ల ఆధ్వర్యంలో జరుగుతుందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం 4.30 గంటలకు సున్నంబట్టీల సెంటర్ పరిసర ప్రాంతాల్లో ప్రచార భేరి జరుగుతుందని పేర్కొన్నారు.

## లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

**విశాలాంధ్ర-విజయవాడ :** కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిన నేపథ్యంలో మోదీని గద్దె దించి లౌకిక, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ అన్నారు. అఖిలపక్ష ప్రజాస్వామ్యవాదులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సోమవారం విజయవాడ హెూటల్ ఐలాపురంలో గాంధీదేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. నేటి గాంధీ ఆర్ఆర్ త్యాగరాజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శంకర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అవలంభిస్తే హిట్లర్, అలెగ్జాండర్‌కు పట్టిన గతే పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహూల్ గాంధీపై అనర్హత వేటు వేయటం దుర్మార్గమైన చర్య అన్నారు. భారతదేశ ఔనత్యాన్ని కాపాడుకోవటం కోసం ప్రజాస్వామ్య వాదులు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలకు చెందిన నాయకులు నరసింహారావు, రియాజ్, జర్నలిస్టు రమణారెడ్డి, మోతుకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీపీ అజిత

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) :** ఎన్టీఆర్ జిల్లా లా అండ్ ఆర్డర్ డీసీపీగా పదవీ భాధ్యతలు చేపట్టిన అజిత మేజండ్ల స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఇటీవల పోలీస్ శాఖలో జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా అనంతపురం ఏపీఎస్‌పీ 14వ బెటానియన్ కమాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అజిత వేజండ్లను ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లా లా అండ్ ఆర్డర్ డీసీపీగా బదిలీ చేసింది. దీంతో జిల్లా డీసీపీగా పదవీ భాధ్యతలు స్వీకరించిన ఆమెకు కలెక్టర్ అభినందనలు తెలిపి శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా యంత్రాంగం పక్షాన పూర్తి సహాయ సహకారం అందిస్తామని తెలిపారు.

## ట్యాంకు పైనుండి జారిపడి వ్యక్తి మృతి

**విశాలాంధ్ర-తిరువూరు:** మండలంలోని ఆంజనేయ పురం లో ఓవర్ హెడ్ ట్యాంక్ పైకి ఎక్కిన వ్యక్తి మంగళవారం ఉదయం కాలుజారి కిందపడి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అల్లాడి శ్రీను (34) మతిస్థిమితం లేక రక్షిత మంచినీటి సరఫరా పథకం ట్యాంకుపై ఎక్కాడు, అదుపుతప్పి కాలుజారి కింద పడిపోగా ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడు. మృతుడు వివాహితుడు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యువతిపై సామూహిక అత్యాచారం కేసులో జీవిత ఖైదు

**విశాలాంధ్ర-విజయవాడ :** యువతిపై సామూహిక అత్యాచారం కేసులో నిందితులకు జీవిత ఖైదు, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, జరిమాన విధిస్తూ విజయవాడ మహిళా సెషన్స్ కోర్ట్ కం ఐదవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి ఐ.శైలజాదేవి తీర్పు వెలువరించారు. నున్న పోలీస్ స్టేషన్‌లో నమోదైన మిస్సింగ్ కేసును విచారించిన అనంతరం నిందితులు1. నున్న వాంబేకాలనికి చెందిన ధారా శ్రీకాంత్ ఏ శేఖర్, ఏలూరు రోడ్ కొత్తవంతెనకు చెందిన చెన్నా బాబురావు, విజయవాడ వించిపేటకు చెందిన జరంగుల పవన్ కళ్యాణ్ లపై నేరం ఋజువైనందున ఈ తీర్పు ఇవ్వటం జరిగింది.దర్యాప్తులో బాగంగా దిశా ఏసీపీ వి.వి.నాయుడుకి రాబడిన సమాచార మేరకు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చటం జరిగింది. నేరం జరిగిన ఒక సంవత్సరం లోపే నేరస్తులకు శిక్షలు పడే విధంగా చేసిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.హెచ్. విష్ణు వర్ధన్, దిశా ఏసీపీ వి.వి.నాయుడు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 25 మంది సాక్షులను విచారించడం జరిగింది.

## వరి కుప్పకు నిప్పుపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

**విశాలాంధ్ర-కోడూరు :** మండల పరిధిలోని లింగారెడ్డిపాలెం వాస్తవ్యులు చిట్టిప్రోలు సీతయ్యకు సంబంధించి 2 యకరాల వరికుప్పను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు వరి కుప్ప పూర్తిగా దహనం అయింది దీనితో సంవత్సర కష్టపడి చేతి వచ్చిన పంట బుగ్గిపాలు కావటంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వారిని స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు పరామర్శించారు. ఈ దుచర్యలకు పాలుపడినవారిపై కట్టినంగా చర్యలు తీసుకుంటామన్నారు.కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తునట్లు ఎసై తెలియచేసారు.

## రామకృష్ణారావు మృతికి సంతాపం

**విశాలాంధ్ర-విజయవాడ :** సీనియర్ పాత్రికేయులు ఆకిరి రామకృష్ణారావు మృతికి ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ సోమవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. రామకృష్ణారావు ఇకలేరు అనే సమాచారం విచారం కలిగించిందని పేర్కొన్నారు. ఆయన ఏపీయూడబ్ల్యూజే ఏర్పాటు చేసిన వృత్తిపరమైన సదస్సులకు, సెమినార్లకు హాజరయ్యేవారని గుర్తు చేశారు. యూనియన్ కార్యకలాపాలకు ఆకాశవాణి ద్వారా ప్రాచుర్యం కల్పించే వారని పేర్కొన్నారు. వారి మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## హెచ్‌బీ కాలనీలో తాగునీరు కలుషితం

**విశాలాంధ్ర-విజయవాడ :** హెచ్‌బీ కాలనీకి నగర పాలక సంస్థ వారు సరఫరా చేస్తున్న త్రాగునీరు డ్రైనేజీ నీటితో కలిసి కలుషితం అవుతున్నాయని హెచ్‌బీ కాలనీ ప్రగతిశీల సంఘం ప్రధాన కార్యదర్శి భావనపల్లి వీరాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలుషిత నీరు తాగటంతో అనేక మంది అనారోగ్యం పాలవుతున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి రక్షిత మంచినీటి అందించాలని కోరారు.

**ఒరిజినల్ దస్తావేజు పోయినది**

ఎన్.టీ.ఆర్ జిల్లా, మైలవరం మండలం, మైలవరం గ్రామనివాసి మట్టా శ్రీనివాసరావు తండ్రి లేటు సాంబయ్య, మైలవరం సబ్-రిజిష్టర్ కార్యాలయంలో నమోదు అయిన జి.కొండూరు గ్రామంలోని ఆర్.ఎస్.నెం : 208/3లో నివేశన స్థలంకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు, ఇంటి నుండి జిరాక్స్‌కు స్కూటీపై వెళుతుండగా, మార్గ మధ్యలో ఎక్కడో జారిపోయినవి. ఎంత వెదికినను దొరికి యుండలేదు. ఆచూకి తెలిసినవారు ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

మట్టా శ్రీనివాసరావు, తండ్రి లేటు సాంబయ్య
మైలవరం మండలం, ఎన్టీఆర్ జిల్లా
సెల్ : 9392622810

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No. 43/2019 IN A.O.P. No.122/2015
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory - DHR/Claimant
Vs
1. Sannala Bala Rama Swamy
2. Mulugu Venkateswara Rao - JDRs/Respondents

NOTICE TO JDR NO.1/ RESPONDENT
SANNALA BALA RAMA SWAMY, 30-32-17, KAKANI NAGAR, CHUTTU GUNTA SIGNAL, MACHAVARAM, VIJAYAWADA-520004.
Take Notice that the above Execution Petition filed by the DHR/Claimant praying orders against JDR-1. The same is posted to **21-04-2023** for your appearance on that day you should attend the court in person or through an advocate at **10.30 A.M**. failing which the matter will be decided in your absence by the Hon'ble Court.
(By order of the Hon'ble Court)
VULISE BRAHMAJI, M.A., L.L.M, Advocate,
D.NO: 8-268,Near Vijayalakshmi Theatre, Kanuru Road, Kamaiahthopu, NTR District-520007
Cell No: 9440636278.
Mail ID: bjlawassociates@gmail.com

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No. 503/2018 IN A.O.P. No.206/2016
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory - DHR/Claimant
Vs
1. Ganta Satya Narayana
2. Kethuboina Tirupal - JDR/Respondents

NOTICE TO JDR NO.1/ RESPONDENT
Jagannadham Ganta, S/o Jagannadham, H.No:41-23-50, Ward-50, Zim Road, Krishnalanka, Krishna, Andhra Pradesh - 520013.
Kethuboina Tirupal, S/o Venkateswarlu H.No:41-22/3-66,Swargapuri Road Krishnalanka, Vijayawada Andhra Pradesh - 520013.
Take Notice that the above Execution Petition filed by the DHR/Claimant praying orders against JDR. The same is posted to **20-04-2023** for your appearance on that day you should attend the court in person or through an advocate at **10.30 A.M**. failing which the matter will be decided in your absence by the Hon'ble Court.
(By order of the Hon'ble Court)
P Babu Rao,
B Surya Prakash Rao, Advocate,
D.NO:27-22-28, J.D. Hospital Road, Governorpet, Vijayawada - 520002
Cell No: 9849695243.
Mail ID: mrbsprao@gmail.com

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No. 910/2019 IN A.O.P. No.380/2014
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory - DHR/Claimant
Vs
1. Akku Naidu Gadi
2. Eswar Kumar Tirumani - JDR/Respondents

NOTICE TO JDR NO.1/ RESPONDENT
**Akku Naidu Gadi, S/o Sanyasi (Late),** D.No.22-17-5C, Ward No 26, Besant Road. Vijayawada, Andhra Pradesh - 520011.
**Eswar Kumar Tirumani, S/o Veera Raghavarao,** D.No:4-13-2-19, Autonagar, Krishna, Andhra Pradesh - 520007.
Take Notice that the above Execution Petition filed by the DHR/Claimant praying orders against JDR. The same is posted to **20-04-2023** for your appearance on that day you should attend the court in person or through an advocate at **10.30 A.M**. failing which the matter will be decided in your absence by the Hon'ble Court.
(By order of the Hon'ble Court)
P Babu Rao,
B Surya Prakash Rao, Advocate,
D.NO:27-22-28, J.D. Hospital Road, Governorpet, Vijayawada - 520002
Cell No: 9849695243.
Mail ID: mrbsprao@gmail.com

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్
(1వ అదనపు జిల్లా జడ్జి కోర్టు) :: ఖమ్మం.
I.A. No: 1 / 2023
IN
I.A. No: 2 / 2022
IN
M.A.T.O.P. No: 272 / 2017
Between:
కంభంపాటి జ్యోత్స్న దేవి
మరియు ఇతరులు .... వాది
మరియు
శ్రీసాయిరాం ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధిగా
చంద్ర శేఖర్ రెడ్డి ... ప్రతివాది
నోటీసు
ప్రతివాది :
శ్రీసాయిరాం ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధిగా చంద్ర శేఖర్ రెడ్డి, తండ్రి: వెంకట రెడ్డి, వయస్సు: 50 సం, షాప్ నెం:128, RCM కాంప్లెక్స్, రైతుపేట, నందిగామ పట్టణం మరియు మండలం, NTR జిల్లా-521 185.
పైన తెలిపిన క్లెయిమ్ పిటీషనర్స్, రెస్పాండెంట్ అయిన మీపై మోటార్ వాహన చట్టం ద్వారా నష్టపరిహారం కొరకు పైన తెలిపిన న్యాయస్థానం నందు దావా వేసినారు. ఇట్టి దావాను యధా స్థితి కి తెచ్చుట కొరకు ఆర్డర్-9, రూల్-9 CPC ద్వారా పిటిషన్ వేసి ఉన్నారు, ఇట్టి వాయిదా ది:27-04-2023న ఉన్నది. మీరు స్వయంగా గానీ న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ముందు ది:27.04.2023న ఉ. గం. 10.30 ని.లకు హాజరు కాగలరు. లేని యెడల మీ పరోక్షమున కేసు విచారించబడును.
// కోర్టు వారి అనుమతితో //
దొంతేబోయిన రామారావు
ఖమ్మం. న్యాయవాది, ఖమ్మం.
ది:16.04.2023 సెల్:9248323057

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా ఆర్బిట్రేషన్/ చిట్‌ఫండ్/ క్లెయిమ్ పిటీషన్ నెం. 318/2021
బిట్‌వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, పటమట బ్రాంచి రిప్రజెంటెడ్ బై లీగల్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
K.Tarun & 2 అదర్స్
Opp-2: K.Vamsi Krishna, S/o. Venkata Vara Prasad, Hindu, Male, aged about 26 Years, Occupation: Business, Resident of D.No: 72-5-1, Lakshmi Hospital Road, Patamata, Vijayawada.
[illegible]
వాయిదా తేది : 21-04-23, ఉదయం గం10.30ని॥లు
శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, లీగల్ మేనేజర్

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా ఆర్బిట్రేషన్/ చిట్‌ఫండ్/ క్లెయిమ్ పిటీషన్ నెం. 317/2021
బిట్‌వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, పటమట బ్రాంచి రిప్రజెంటెడ్ బై లీగల్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
K.Praveen Kumar & 3 అదర్స్
Opp-4: K.Surendra Kumar, S/o. Paparao, Hindu, Male, aged about 38 Years, Occupation: Employee, Designation : Office Asst. Pragathi Grameena Bank, Cherukuru, Residence of D.No: 18-225/A, Santhi Nagar, Tiruvuru, Krishna Dist- 526 235.
[illegible]
వాయిదా తేది : 21-04-23, ఉదయం గం10.30ని॥లు
శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, లీగల్ మేనేజర్

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా ఆర్బిట్రేషన్/ చిట్‌ఫండ్/ క్లెయిమ్ పిటీషన్ నెం. 21/2022
బిట్‌వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, పటమట బ్రాంచి రిప్రజెంటెడ్ బై లీగల్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
V.Ramanaiah & 1 అదర్స్
Opp-1: V.Ramanaiah S/o. Guravaiah (Late), Hindu, Male, aged about 40 Years, Occupation: Business Residence of D.No: 48-6/1-3, Rama Chandra Nagar, Mahanadu Road, Auto Nagar, Vijayawada.
[illegible]
వాయిదా తేది : 21-04-23, ఉదయం గం10.30ని॥లు
శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, లీగల్ మేనేజర్

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా
ఆర్బిట్రేషన్/చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం. 17/2022
బిట్‌వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, పటమట బ్రాంచి రిప్రజెంటెడ్ బై లీగల్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
B. Narsi Reddy & 3 అదర్స్ - అపోనెంట్స్
Opp-1: B. Narsireddy, S/o. Sambi Reddy, Hindu, Male, Aged about 31 years, Residence of D.No: 3-16, Temple Street, Ramanna Palem, Yerrupalem, Khammam - 507201.
Opp-4: T. Jaya, W/o. Raghavulu, Hindu, Female, Aged about 42 years, Occupation: Employee, Designation : Secondary Grade Teacher, Emp Code : 1654085, Z.P.S.S.V.M. Banjar, Penubally, Khammam, Residence of Main Road, Choudavaram, Penubally Mandal, Khammam - 507302.
[illegible]
వాయిదా తేది : 21-04-2023, ఉదయం గం10.30ని॥లు
శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, లీగల్ మేనేజర్

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా
ఆర్బిట్రేషన్/చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం. 20/2022
బిట్‌వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, పటమట బ్రాంచి రిప్రజెంటెడ్ బై లీగల్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
B. Koti Reddy & 6 అదర్స్ - అపోనెంట్స్
Opp-2 : K. Surendra Babu, S/o. Nageswara Rao, Hindu, Male, Aged about 44 years, Occupation : Employee, Designation : Secondary Grade Teacher, Emp Code : 1629683, U.P.P. School, Ganeshampadu,, Penubalil (MD), Residence of D.No : 18-60, Ashok Nagar, Tiruvuru, Krishna Dist - 521235.
Opp-6 : B. Srinivasa Reddy, S/o. Sangireddy, Hindu, Male, Aged about 38 years, Occupation : Employee, Designation : Police Constable (Civil), Emp Code : 1603431, (PO) Khammam, Residence of D.No : 3-61, Ramannapalem, Yerrupalem, Khammam - 507201.
[illegible]
వాయిదా తేది : 21-04-2023, ఉదయం గం10.30ని॥లు
శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, లీగల్ మేనేజర్

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా
ఆర్బిట్రేషన్/చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం. 19/2022
బిట్‌వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, పటమట బ్రాంచి రిప్రజెంటెడ్ బై లీగల్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
B. Srinivasa Reddy & 3 అదర్స్ - అపోనెంట్స్
Opp-1 : B. Srinivasa Reddy, S/o. Sangireddy, Hindu, Male, Aged about 38 years, Occupation : Employee, Designation : Police Constable (Civil), Emp Code : 1603431, (PO Khammam, Residence of D.No : 3-61, Ramannapalem, Yerrupalem, Khammam - 507201.
Opp-3 : K. Surendra Babu, S/o. Nageswara Rao, Hindu, Male, Aged about 44 years, Occupation : Employee, Designation : Secondary Grade Teacher, Emp Code : 1629683, U.P.P. School, Gameshapnadu,, Penubalil (MD), Residence of D.No : 18-60, Ashok Nagar, Tiruvuru, Krishna Dist - 521235.
[illegible]
వాయిదా తేది : 21-04-2023, ఉదయం గం10.30ని॥లు
శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, లీగల్ మేనేజర్

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా
ఆర్బిట్రేషన్/చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం.16/2022
బిట్‌వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, పటమట బ్రాంచి రిప్రజెంటెడ్ బై లీగల్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
B. Narsi Reddy & 3 అదర్స్ - అపోనెంట్స్
Opp-1 : B. Narsireddy, S/o. Sambi Reddy, Hindu, Male, Aged about 31 years, Residence of D.No: 3-18, Temple Street, Ramanna Palem, Yerrupalem, Khammam - 507201.
Opp-2 : B. Koti Reddy, S/o. Sangireddy, Hindu, Male, Aged about 42 years, Occupation : Employee, Designation : Secondary Grade Teacher, Emp Code : 1630869, M.P.P. School, Seetharampuram, Penubalil (MD), Residence of D.No : 3-83, Chintha Gudem, Mutta Gudem Post, Penubalil (MD), Khammam - 507209.
Opp-3 : A. Aruna Kumar, W/o. B. Kotireddy, Hindu, Female, Aged about 39 years, Occupation : Employee, Designation : Secondary Grade Teacher, Emp. Code : 0616782, M.P.P. School, Guttapadu, Penubalil (MD), Residence of D.No : 3-83, Chintha Gudem, Mutta Gudem Post, Penubalil (MD), Khammam - 507209.
[illegible]
వాయిదా తేది : 21-04-2023, ఉదయం గం10.30ని॥లు
శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, లీగల్ మేనేజర్

# రబీలో 1.35 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) :** రబీలో జిల్లా వ్యాప్తంగా 16,777 హెక్టార్లలో 1.35 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యే అవకాశం ఉందని పౌర సరఫరాల అధికారులు, రైస్ మిల్లర్ల సమన్వయంతో రైతుల నుండి ధాన్యం సేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మంగళవారం పౌర సరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, రవాణ, లీగల్ మెట్రాలజీ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీలో సుమారు 1,35,060 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ఇందులో రైతు భరోసా కేంద్రాల ద్వారా సుమారు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటను సేకరించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. 206 రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. రబీ ధాన్యం సేకరించేందుకు అవసరమైన సుమారు 6 లక్షలకు గోనె సంచులను గత ఖరీఫ్‌లో రైస్ మిల్లర్లకు అందించిన గోనె సంచులను తిరిగి ఆర్‌బీకేలకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2022-23లో ప్రభుత్వం ఖరీఫ్ పంటకు ప్రకటించిన విధంగా సాధరణ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ.2,040 ఏ గ్రేడ్ రకానికి రూ.2,060ను రబీ పంటకు కూడా మద్దతు ధరగా చెల్లించడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల వద్ద తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను నిర్ధారించి ధాన్యం సేకరణ చేయాలన్నారు. ధాన్యం సేకరణలో సంచులు నింపడం, కుట్టడం, లోడింగ్‌కు అయ్యే హమాలీల ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈ సమావేశంలో జేసీ డాక్టర్ పి.సంపత్ కుమార్ డీఆర్‌డీఏ పీడీ కే.శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ పీ.శివరామమూర్తి, డీఎస్‌వో పీ.కోమలి పద్మ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణమ్మ, లీగల్ మెట్రాలజీ బీ.కుమారి, డీటీసీ ఎం.పురేంద్ర, డీసీవో సీహెచ్.శైలజ, మార్కెటింగ్ ఏడీ ఏ.కిషోర్, డీసీఎంఎస్ మేనేజర్ ప్రసాద్, సిడబ్ల్యుసి మేనేజర్లు ఎం.సుమన్, ఎన్,నితిన్ పాల్గొన్నారు.

**వేసవి ఎండలను అదిగమించేందుకు చర్యలు చేపట్టండి**

వేసవి ఎండలను అదిగమించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంది అధికారులను ఆదేశించారు. ప్రజలు వడదెబ్బ భారిన పడకుండా అవగాహన కల్పించాలని, స్వచ్చంద సంస్థల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి వేసవి వడగాల్పులు, వడదెబ్బ ముందస్తు జాగ్రత్త చర్యలపై కలెక్టర్ మంగళవారం టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రెండు నెలల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించాలని, జనం రద్దీగా ఉండే ప్రాంతాలైన బస్‌స్టేషన్, షాపింగ్ మాల్స్, వద్ద స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు స్థానిక ఏఎన్ఎంలతో సమన్వయం చేసుకుని వడగాల్పులుపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లును అందుబాటులో ఉంచాలన్నారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉంటుంది కాబట్టి విద్యుత్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవిలో ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని, అత్యవసరమైతే గొడుగు, తెలుపు రంగు, పలుచటి చేనేత వస్త్రాలను ధరించటం, తలకు టోపీ లేదా రుమాలు వాడటం, వేడిగాలులు తగలకుండా చూసుకోవాలని తెలిపారు. నిపుణులు అందించే సూచనలు పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జేసీ డాక్టర్ పీ.సంపత్‌కుమార్, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ డీవీ.రమణ, డీపీవో జీ.సునీత పాల్గొన్నారు.

## దయాగ్నోస్టిక్స్‌లో తాజా పురోగతులపై కామినేని హాస్పిటల్ లో సీఎంఈ

**విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) :** తెలుగు రాష్ట్రాల్లో వైద్య రంగానికి విశిష్ట సేవలందిస్తోన్న కామినేని హాస్పిటల్ దయాగ్నోస్టిక్స్‌లో తాజా పురోగతులపై కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ)ని విజయవాడ కామినేని హాస్పిటల్ లోని ఆడిటోరియంలో జరిగింది. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైద్యులు దయాగ్నోస్టిక్స్ రంగంలో తాజా పురోగతులపై సెషన్ల వారీగా చర్చించారు. ఈ అంశంపై వైద్య నిపుణులు కొన్ని కీలక ప్రసంగాలు చేశారు. జెనెటిక్స్, మైక్రోబయాలజీ, మాలిక్యులర్ బయాలజీ రంగాలలో నిష్ణాతులైన డా. అన్నీ క్యూ హసన్, సీనియర్ కన్సల్టెంట్ జెనెటిసిస్ట్, సర్టిఫైడ్ జెనెటిక్ కౌన్సెలర్, డా. లక్ష్మీ, ల్యాబ్ డైరెక్టర్, కన్సల్టెంట్ మైక్రోబయాలజిస్ట్, అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మైక్రోబయాలజీ డా. గురు ప్రసాద్ లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. వైద్యుల కోసం మైక్రోబయాలజీ ఎసెన్షియల్స్, మైకోబాక్టీరియాలజీ, ఆటోమేటెడ్ దయాగ్నొస్టిక్ సిస్టమ్స్, ఆటో ఇమ్యూన్ డిసీజెస్ తో పాటు బాక్టీరియాలజీ కోసం దయాగ్నొస్టిక్ టెస్ట్‌లు వంటి వివిధ అంశాలపై చర్చించారు. రోగనిర్ధారణలో మాలిక్యులర్ బయాలజీ ప్రాముఖ్యత, జన్యు పరీక్ష, ఆటో ఇమ్యూన్ వ్యాధి, మల్టీప్లెక్స్ పీసీఆర్, హెచ్ఐవీ పీసీఆర్, హెపటైటిస్ బీ అండ్ సీ వైరల్ లోడ్, హెచ్ఎల్ఏ క్రాస్-మ్యాచింగ్ వంటి వివిధ వ్యాధులకు సంబంధించిన వ్యాధి నిర్ధారణలపై కూడా వైద్య నిపుణులు కీలక ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా విజయవాడలోని కామినేని హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ నవీన్ మాట్లాడుతూ.. "కామినేని హాస్పిటల్స్‌లో దయాగ్నోస్టిక్స్‌లో తాజా పురోగతులపై నిర్వహించిన సీఎంఈ కార్యక్రమం భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి కామినేని హాస్పిటల్ కట్టుబడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో వైద్య నిపుణులు తమ రంగంలో వస్తున్న తాజా పురోగతులను తెలుసుకోవడానికి, అప్‌డేట్ గా ఉండేందుకు ఈ కార్యక్రమాలు గొప్ప అవకాశాలుగా చెప్పవచ్చన్నారు.

## హాయర్ టార్గెట్ 100 బిలియన్ల టర్నోవర్

**విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) :** గృహోపకరణాల మార్కెట్ లో గ్లోబల్ లీడర్ గా అప్రతిహతంగా దూసుకుపోతోందనీ హాయర్ ఇండియా ప్రెసిడెంట్ సతీష్ ఎన్.ఎస్ తెలిపారు. హాయర్ అప్లయన్సెస్ ఇండియా (హాయర్ ఇండియా). హాయర్ ఇప్పటివరకు వినియోగదారుల కోసం ఎన్నో అద్భుతమైన, వినూత్నమైన ఉత్పత్తులను లాంచ్ చేసిందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి అన్ని గృహోపకరణాలు, వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ లో వన్ స్టాప్ సొల్యూషన్ గా నిలవాలనేది. హాయర్ లక్ష్యం. 2023, 2024 సంవత్సరాల్లో వరుసగా 40శాతం ఆదాయంలో వృద్ధిని సాధించగలమని అశాభావం వ్యక్తం చేశారు.

## హెచ్ 3ఎన్2 ఫ్లూకు 4-ఇన్-1 వ్యాక్సిన్ తో చెక్

**విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) :** ఐసీఎంఆర్ ఇటీవల విడుదల చేసిన నివేదికల ప్రకారం హెచ్ 3ఎన్2 వైరస్ కారణంగా సంభవిస్తున్న ఫ్లూ దేశంలో వేగంగా విస్తరిస్తుంద నీ బ్రైట్ చిల్డ్రన్స్ హాస్పిటల్ పీడియాట్రిషియన్ డాక్టర్ బి. కార్తీక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ 'ఫ్లూ ఇన్ఫెక్షన్ ల కారణంగా ఐదేళ్ల లోపు చిన్నారులు అతి తీవ్రమైన అనారోగ్యం బారిన పడవచ్చన్నారు. ఈ సంవత్సరం హెచ్ 3ఎన్2, ఉపరకపు వైరస్ కారణంగా ఎక్కువగా ఫ్లూ ఇన్ఫెక్షన్లు కనిపిస్తున్నాయనీ, ఈ తీవ్రత ఎక్కువగా ఉన్నవారు హాస్పిటల్లో చేరాల్సిన పరిస్థితి కూడా కనిపిస్తుందన్నారు. ఫ్లూ నివారణలో అత్యంత ప్రభావశీల పద్ధతిలలో ఒకటిగా 4 ఇన్ 1వ్యాక్సినేషన్ నిలుస్తుందనీ వివరించారు.

## మారుతి నుంచి సుజుకీ సూపర్ క్యారీ

**విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) :** మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్, తమ అభివృద్ధి చేయబడిన లైట్ కమర్షియల్ వెహికిల్ సూపర్ క్యారీ ఆరంభాన్ని ప్రకటించినట్లు మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి శశాంక్ శ్రీవాత్సవ పేర్కొన్నారు. మారుతి సుజుకీ వారి సూపర్ క్యారీ మినీ-ట్రక్ ను 4-సిలిండర్ ఇంజన్ వినియోగదారులకు అందుబాటులోకి తెస్తుందన్నారు. ఇప్పుడు అది పెట్రోల్ వేరియెంట్ లో మెరుగుపరచబడిన సామర్థ్యాన్ని అందిస్తోందనీ, ఇంతకు ముందు కంటే ఎక్కువ ఎత్తైన ప్రదేశాలకు కస్టమర్స్ డ్రైవ్ చేసే వీలు కల్పించే మెరుగుపరచబడిన గ్రేడబిలిటిని అందించే అభివృద్ధి చేయబడిన ఫైవ్-స్పీడ్ మేన్యువల్ ట్రాన్స్ మిషన్ కు కొత్త ఇంజన్ తయారు చేయబడిందని వివరించారు.

## నాయిస్ క్యాన్సిలింగ్ ఫీచర్లతో డబ్ల్యుహెచ్-1000ఎక్స్ఎం5

**విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) :** మొదటిసారి 2022లో విడుదల చేసిన నాటి నుంచి డబ్ల్యుహెచ్-1000ఎక్స్ఎం5 వైర్‌లెస్ హెడ్‌ఫోన్స్ సుప్రసిద్ధమైన నాయిస్ క్యాన్సిలేషన్, మెరుగైన శబ్ద నాణ్యతను సైతం ఇవి కలిగి ఉన్నాయనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పుడు సోనీ, అత్యంత ప్రాచుర్యం పొందిన డబ్ల్యుహెచ్-1000ఎక్స్ఎం5 నుంచి సాంకేతికతను అత్యంత ఆకర్షణీయమైన నూతన మిడ్‌నైట్ బ్లూ కలర్‌లో అందిస్తుందన్నారు. మిడ్‌నైట్ బ్లూకలర్‌లో డబ్ల్యుహెచ్-1000ఎక్స్ఎం5 కేవలం అమెజాన్ డాట్ ఇన్‌పై భారతదేశంలో ఈనెల 14 నుంచి లభ్యమవుతుందన్నారు.

## పరిమ్యాచ్ స్పోర్ట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా శివమ్ దూబే

**విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట):** ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 2023 ప్రారంభం కావడంతో, సుప్రసిద్ధ స్పోర్ట్స్‌వేర్ బ్రాండ్ పరిమ్యాచ్ స్పోర్ట్స్, తమ బ్రాండ్ అంబాసిడర్‌గా శివమ్ దూబేను ఎన్నుకున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. శివమ్ దూబే ఐపీఎల్ 2023లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడుతున్నాడు. క్లీన్ హిట్టర్‌గా అత్యద్భుతమైన రికార్డు ఉంది. తాను పరిమ్యాచ్ బ్రాండ్ అంబాసిడర్ కావడం గురించి శివమ్ మాట్లాడుతూ "స్పోర్ట్స్ ఎటైర్‌లో సుప్రసిద్ధమైన పరిమ్యాచ్ స్పోర్ట్స్ కు ప్రాతినిధ్యం వహిస్తుండటం పట్ల సంతోషంగా ఉన్నానని అన్నారు.

## ఛీప్ మాట్రిన్‌లపై వేధింపులు-వివక్షత లేదు

**విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) :** కోవిడ్ కేసుల సంఖ్య పెరగడంతో రైల్వే హాస్పిటల్‌లో కోవిడ్-19 రోగుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసాము. నర్సింగ్ సిబ్బంది కొరత ఉన్నందున సిఎన్ఎస్ సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్న రజనీ కుమారి పద్మకమలను వార్డులలో ఇంచార్జిగా పని చేయాలని సూచించామని అందుకు వారుకుడా అంగీకారం తెలిపారని ఇందులో కుల వివక్షత ఎక్కడా లేదని రైల్వే అసుపత్రి ఛీఫ్ మెడికల్ సూపర్‌డెంట్(సిఎంఎస్) ఎం.శౌరిబాల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ,ఎస్టీలకు చెందిన సిఎన్ఎస్ సూపర్‌వైజర్లుగా పని చేస్తున్న వారిని వేధింపులకు గురిచేస్తున్నామని చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తం అన్నారు. కోవిడ్ కేసుల సంఖ్య పెరగడం,నర్సింగ్ సిబ్బంది కొరత ఉడంటం వలన వారికి గత శనివారం వార్డులలో ఇంచార్జిగా చేయటానికి అంగీకరించారన్నారు. అయితే సోమవారం ఈ ఇద్దరు ఉదయం విధులకు వచ్చిన ఉద్యోగులను అటెండన్స్ లో సంతకం: పెట్టనివ్వకుండా వారి విధులకు ఆటంకం కలిగిస్తూ, హాస్పిటల్ కి వచ్చిన పేషెంట్లకి అసౌకర్యం కలిగిస్తూ డాక్టర్ల గదులు తెరవకుండా, ఉద్యోగులను కూడగట్టి ధర్నా చేపట్టారన్నారు. ఎటువంటి చర్చలు లేకుండా విధులకు హాజరు కావటానికి వచ్చిన ఉద్యోగుల్ని పురిగొలిపి అందోళనకు దిగి తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడ్డారన్నారు. ఇందులో ఎక్కడా వివక్షత లేదని గ్రహించిన సిబ్బంది తిరిగి విధుల్లో చేరారన్నారు.

## ఘనంగా బూరగడ్డ పుటినరోజు వేడుకలు

**విశాలాంధ్ర-గుడివాడ :** గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పుట్టినరోజు కార్యక్రమాలను అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ ఎజికే స్కూల్ సెంటర్లో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ శిబిరంలో పార్టీ నేతలతో కలిసి శ్రీకాంత్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ను జనసేన జిల్లా నాయకులు పాలంకి సారథి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సాయన రాజేష్, మీరా షరీఫ్, వేమూరి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 'మిషన్ వాత్సల్య సంక్షేమ' దరఖాస్తులు



**విశాలాంధ్ర-గంపలగూడెం :** మిషన్ వాత్సల్య సంక్షేమ పథకం కొరకు అంగన్వాడీ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎర్రమల. పిచ్చిరెడ్డి మంగళవారం తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే వారి అర్హతలను ఆయన ఈ విధంగా సూచించారు. తల్లిదండ్రులు లేని బడిలో చదివే పిల్లలు, వితంతువుల పిల్లలు ,విడాకులు పొందిన మహిళల పిల్లలు అర్హులు ,తల్లిదండ్రులు ఇద్దరు కోలుకోలేని వ్యాధితో జీవించే వారి పిల్లలు, పిల్లలను పోషించే స్థితిలో లేని తల్లిదండ్రుల పిల్లలు అర్హులు , ప్రకృతి వైపరీత్యాల వల్ల విడిపోయిన బాలలు, బాల కార్మికులు అర్హులని ఆయన తెలిపారు. 18 సంవత్సరాల వయసులోపు ఉండాలని కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 72,000 వరకు ఉండవచ్చునని తెలిపారు. అర్హత పొందిన బాలలకు నెలకు 4000 రూపాయలు చొప్పున 18వ సంవత్సరం వయస్సు వచ్చేవరకు స్కాలర్‌షిప్ అందజేయడం జరుగుతుందని ,అర్హులైన వారు అంగన్వాడి కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎర్రమల .పిచ్చిరెడ్డి తెలియజేశారు.

## అవినీతి లేని పారదర్శక విధానాలతో పౌష్టికాహారం

**- ఆహార కమిషన్ మెంబర్ గంజి మాలాదేవి**

**విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట :** రాష్ట్ర ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించి తద్వారా మెరుగైన సమాజం నిర్మించే దిశగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేస్తున్నారని ఫుడ్ కమిషన్ మెంబర్ గంజి మాలా దేవి అన్నారు. నేడు నగర్ లోని ఫుడ్ కమిషన్ కార్యాలయంలో అభిమానులు ఉద్యోగుల మధ్య గంజి మాలాదేవి ఫుడ్ కమిషన్ మెంబర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతికి తావులేంకుండా సక్రమంగా పేదలకు బడుగు బలహీన వర్గాల ఆహారాన్ని అందించే విధంగా కృషి చేస్తానని ఫుడ్ కమిషన్ మెంబర్ గంజి మాలాదేవి అన్నారు. రాష్ట్రంలో ఫుడ్ కమిషన్ లో నాలుగు విభాగాలు గా ఉన్నాయని ఆ నాలుగు విభాగాలలో అవినీతికి తావు లేకుండా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు పౌష్టికాహారం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం ప్రభుత్వం నుంచి వచ్చే సరుకులు అందరికీ సరఫరా అయ్యేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ఆయన నాపై ఎంత నమ్మకంతో ఈ గురుతరమైన బాధ్యతను నాకు అప్పగించారని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ కార్యక్రమాలు అందాల చూస్తానని అన్నారు. పౌష్టికాహారం, బాలామృతం గర్భిణీ స్త్రీలకు బిడ్డలు ఎదుగుదలకై సమతుల్యమైన ఆహారం సరఫరా చేస్తామన్నారు. హాస్టల్ లో తన తనిఖీ చేస్తూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సరైన మోతాదులతో అందుతుందో లేదో తనిఖీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల ఆహారం దళారులకు అందకుండా విద్యార్థులకు సక్రమంగా అందాల అనే చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో కలసి నిర్మాణాత్మకంగా పని చేస్తామని అన్నారు. ఈ పదవి రావటానికి కారణమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, చైర్మన్ విజయ ప్రతాప్ కి, ఏ ఎస్ ఓ కి కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్ని ప్రమాదాలు సమయంలో అప్రమత్తం

**విశాలాంధ్ర-కంచికచర్ల :** అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు జరగవని లీడింగ్ ఫైర్ మెన్ కృష్ణ మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అగ్నిమాపక వారోత్స వాల్లో భాగంగా ఐదవ రోజు కంచిక చర్ల పట్టణంలోని హెచ్ పి గ్యాస్ కంపెనీ లో మరియు పెట్రోల్ బంక్ అవుట్ లెట్‌లో పనిచేస్తున్న సిబ్బందికి యాజమాన్యానికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల గూర్చి తెలిపా రు. అనంతరం వాటి నివారణ నివారణకై కొన్ని ప్రదర్శనలు కూడా నిర్వహించారు. అగ్ని ప్రమాదాలపై గల రకాలను గురించి తెలుపుతూ పెట్రోలు వినియోగంలో తీసుకో వలసిన జాగ్రత్తలు గురించి, డెమో ద్వారా చూపించడం జరిగిందన్నారు. తదుపరి అక్కడివారికి కరపత్రాలను బ్రోచర్స్ ను పంపిణీ చేయడం జరి గిందన్నారు. అగ్నిమాపక వారోత్స వాలు ఈనెల 20వ తేదీతో వారోత్స వాలు ముగిస్తాయని తెలిపారు. ముంబై ఓడరేవు నందు జరిగిన అగ్ని ప్రమాదమునందు దాదాపు 64 మంది అగ్నిమాపక సిబ్బంది తో పాటు వందల సంఖ్యలో ప్రజలు మృతిచెందడం జరిగిందని దీనికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి అగ్నిమాపక వారోత్సవాలను జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగు తోందన్నారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్ పి.వి.ఎస్.ఎం. కృష్ణ మూర్తి, లీడింగ్ ఫైర్ మెన్ కె. పవన్ కుమార్, బి.శ్రీను,యం. ఆశోక్, ఎస్ కె తాజుద్దీన్,బి సంజయ్ వర్మ,జి. వెంకట నర్సయ్య,ఈ. కృష్ణ రెడ్డి, షేక్ సుభాని, శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించిన సీఎం

**విశాలాంధ్ర-కంచికచర్ల :** అన్నపూర్ణగా పిలవబడుతున్న ఏపీ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా బ్రష్టు పట్టించడమే కాక అప్పుల ఆంధ్ర ప్రదేశ్గా మరియు మత్తు ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని నందిగామ మాజీశాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆరోపించారు. టిడిపి జాతీయ నాయకులు రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో కంచికచర్ల పట్టణ వసంత కాలనీ నందు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందిగామ మాజీ శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి కలయ తిరిగి ప్రజల సమస్య అడిగి తెలుసు కున్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగేళ్ల వైసిపి పాలనలో మహిళలకు తీరని అన్యాయా%శీ% జరిగిందన్నారు. దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్ మద్యాన్ని రాష్ట్ర ఆదాయ వనరులుగా మరల్చు కున్నారని దుయ్యబట్టారు. అలాగే పేద ప్రజలను పన్నుల రూపంలో పీల్చుకు తింటున్నారని ఎద్దేవా చేశారు. స్టిక్కర్లు పట్టుకొని ఇళ్ల వద్దకు వస్తున్న వారిని నిలదీయాలని ప్రజలకు మాజీ ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెదేపా నాయకులు గుత్తా రత్నం గుర్రం రామకృష్ణ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు టిడిపి మండల పార్టీఉపాధ్యక్షులు గుత్తా ఓంకార్ టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకటరావు మాజీ ఎంపీటీసీ సభ్యులు బాణావత్ త్రివేణి రొంపిచర్ల శ్యాము మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు నల్ల నాగుల అరుణ క్లస్టర్ ఇంచార్జ్ తాడపనేని లక్ష్మణ రావు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ సైదులు మండల బీసీ సెల్ అధ్యక్షులు కంచె రమేష్ షేక్ రఫీ షేక్ నాగుల మీరా బత్రి వాసు యాదల శ్రీను పరాల శీను కేబుల్ ప్రసాదు నంబూరు దుర్గారావు రాజేష్ తదితర కార్యకర్తలు నాయ కులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## కూచిపూడి దుర్గా నగర్‌లో "మానమ్మకం నువ్వే జగన్"

**విశాలాంధ్ర -కూచిపూడి :** మొవ్వ మండలం కూచిపూడి దక్షిణ దళితవాడ (దుర్గా నగర్) లో మంగళవారం "మా నమ్మకం నువ్వే జగన్ "కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ కన్వీనర్లులో ఒకరైన మద్దాల కామేశ్వరరావు ఆ ప్రాంతాల వాలంటీర్లుతో కలసి ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు తలుపులపై, గోడలపై అతికించి కరపత్రాలు అందజేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీలపై అవగాహన కలిగించారు. ఈయనతో పాటు వాలంటీర్లు కృష్ణకుమారి, మద్దాల భవాని పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్‌లో రెండవ భారత్ గౌరవ్-పుణ్య కాశీ యాత్ర ఎక్స్‌ప్రెస్‌కు ఘన స్వాగతం

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** రెండవ భారత్ గౌరవ్-పుణ్య కాశీ యాత్ర ఎక్స్‌ప్రెస్‌కు మంగళవారం విజయవాడ స్టేషన్‌లో అధికారులు, యాత్రికులు ఘన స్వాగతం పలికారు. ఈ టూరిస్ట్ సర్క్యూట్ రైలులో విజయవాడ నుండి 124 మంది యాత్రికులు బయలుదేరారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన రెండవ భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు సికింద్రాబాద్ నుండి బలయలుదేరింది. ఈనెల 22 నుండి మే 3 వరకు జరగనున్న గంగా పుష్కరాల కారణంగా అన్ని వర్గాల నుండి భారీ డిమాండ్‌తో ఈ రైలుకు 100% ఆక్యుపెన్సీతో మొదటి,రెండవ పర్యటనలకు భారీ స్పందన వచ్చింది. విజయవాడలో ప్రయాణికులను ఎక్కించేందుకు ఫాట్‌ఫామ్ నెం.7పై ప్రత్యేక కియోస్క్‌ను ఏర్పాటు చేశారు స్టేషన్‌లో ప్రయాణికులకు ఫలహారాలు అందించారు. "పుణ్య క్షేత్ర యాత్ర / గంగా పుష్కరాలు యాత్ర: పూరి - కాశి - అయోధ్య" అని పేరు పెట్టబడిన ఈ రైలును ఇండియన్ రైల్వేస్ క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సిటిసి) నిర్వహిస్తోంది. రైలులో ప్రయాణించే యాత్రికుల పర్యాటక ప్రయాణీకుల కోసం ఎండ్-టు-ఎండ్ సేవలను అందిస్తోంది. ఇందులో అన్ని ప్రయాణ సౌకర్యాలు (రైలు,రోడ్డు రవాణాతో సహా), వసతి సౌకర్యం, క్యాటరింగ్ ఏర్పాట్లు (ఉదయం టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్ ,డిన్నర్ - ఆన్-బోర్డ్,ఆఫ్-బోర్డ్ రెండూ), ప్రొఫెషనల్, ఫ్రెండ్లీ టూర్ ఎస్కార్ట్‌ల సేవలు, భద్రత రైలులో (అన్ని కోచ్‌లలో అమర్చిన సి.సి టివి కెమెరాలతో సహా), అన్ని కోచ్‌లలో పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సౌకర్యం కల్పించారు. ఈ పర్యటనలో పూరి, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య మరియు ప్రయాగ్‌రాజ్‌లోని ముఖ్యమైన మరియు చారిత్రక ప్రదేశాలను 8 రాత్రులు / 9 రోజుల వ్యవధిలో సందర్శించడం జరుగుతుంది. ఈ రైలు ఎసి,నాన్-ఎసిక్లాస్ కోచ్‌లను కలిగి ఉంటుంది. భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు 3వ ట్రిప్ ఏప్రిల్ 29న, 4వ ట్రిప్ మే 13న,5వ ట్రిప్ 27 మే, 2023న ప్రారంభమవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని మొత్తం 9 స్టాపింగ్ స్టేషన్‌ల (సికింద్రాబాద్‌తో సహా) నుండి యాత్రికులకు అవకాశం కల్పించారు. విజయవాడ స్టేషన్‌లో డ్యూటీ ఇన్‌స్పెక్టర్లు, ఆపరేటింగ్, సెక్యూరిటీ, మెకానికల్ సిబ్బంది హాజరై ఏర్పాట్లను పర్యవేక్షించారు

## మస్జిద్ ఏ తాజ్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి టిడిపి చేయూత

**విశాలాంధ్ర-నందిగామ రూరల్ :** అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ముస్లిం మైనార్టీలకు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు మంగళవారం మండల పరిధిలోని మునగచర్ల గ్రామం లో మస్జిద్ ఏ తాజ్ కాంపౌండ్ వాలు నిర్మాణ నిమిత్తం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మరియు స్థానిక తెదేపా నేతలతో కలసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య చేతుల మీదుగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మసీద్ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగినది. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న పవిత్ర పండుగ రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు చంద్రబాబు హయంలో రంజాన్ పండగ సందర్భంగా ప్రతి ఒక్క ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా అందించడం జరిగిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం మైనార్టీలను మైనార్టీ పండుగలకు ప్రాధాన్యత లేకుండా చేస్తుందని అన్నారు ముందుగా గ్రామంలోని ముస్లిం మైనార్టీ కుటుంబాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొంగులూరి నరసింహయ్య గ్రామ నాయకులు సీనియర్ నాయకులు గ్రామస్తులు విరివిగా పాల్గొన్నారు

## స్విమ్మింగ్ పూల్స్‌లో తాత్కాలిక ఉద్యోగాలకు దరఖాస్తులు

**విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ :** నగర పాలక సంస్థ పరధిలోని స్విమ్మింగ్ పూల్స్‌లో తాత్కాలిక పద్ధతిన నెలకు రూ.12వేలు గౌరవ వేతనంపై లైఫ్ గార్డ్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు స్పోర్ట్స్ ఇంచార్జ్ డైరెక్టర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని వీఎంసీకి చెందిన స్విమ్మింగ్ పూల్స్‌లో కాళీగా ఉన్న 4 లైఫ్ గార్డ్ పోస్టులకు అర్హతలు కలిగిన నిరుద్యోగుల నుండి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులై, 18 ఏళ్ళ నుంచి 40ఏళ్ళ మధ్య వయస్సు కలిగిన ఆయా పోస్టుల్లో కనీసం మూడేళ్ళ అనుభవం కలిగి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాచే స్విమ్మింగ్‌లో సేఫ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొని ఉన్న అర్హతలు కలిగిన అభ్యర్థులు అన్ని వివరాలతో కూడిన తమ బయోడేటాను తగిన సర్టిఫికెట్లతో జతచేసి స్థానిక దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం, బందర్ రోడ్డులోని స్పోర్ట్స్ విభాగం ఏప్రిల్ 25 సాయంత్రం 5 గంటలలోపు స్వయంగా అందచేయాలని తెలిపారు.

## అగ్నిమాపక వారోత్సవాలు

**విశాలాంధ్ర - గుడివాడ :** గుడివాడ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు 5వ రోజు మంగళవారం పరిశ్రమలకు, పెట్రోల్ బంక్ లు మరియు గ్యాస్ గోడౌన్ల యందు అగ్నిప్రమాదలపై అవగాహన కల్పించారు. స్థానిక బంటుమిల్లి రోడ్ నందు గల పద్మనాభ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ ఏజెన్సీ, నందివాడ మండలం తమిరిశలోని ఉమా స్పిన్ టెక్స్, బస్ స్టాండ్ రోడ్ నందు గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ మరియు మల్లాయపాలెం హెచ్.పి పెట్రోల్ బంక్‌లలో అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్ని మాపక అధికారి జె.ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

**చల్లపల్లిలో...**

అవనిగడ్డ ఫైరేషన్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాద వారోత్సవాలు చల్లపల్లిలో మంగళవారం జరిగాయి. స్థానిక పద్మావతి హాస్పటల్ వద్ద ఫైర్ ఆఫీసర్ పీఎస్ వీవీ.ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిప్రమాదాల సమయంలో అప్రమత్తంగా వ్యవహరించటం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చనీ, ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని ఆసుపత్రి సిబ్బందికీ, స్థానిక ప్రజలకు తెలియచేశారు. గ్యాస్ సిలిండర్ నుంచీ గ్యాస్ లీకై మంటలు వచ్చిన సందర్భాల్లో ఏవిధంగా ప్రమాదాన్ని నివారించవచ్చనే విషయమై అవగాహన కల్పించటంతోపాటు మహిళలు, పురుషులతో ప్రయోగాత్మకంగా చేయించి వారికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.వరప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కూచిపూడిలో...**

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన మంగళవారం మొవ్వ (కూచిపూడి) లోని ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) లలో సిబ్బందికి అగ్ని ప్రమాదాల గురించి అవగాహన తో పాటు డెమోను ఎస్ ఎఫ్ ఓ కే వెంకటేశ్వరరావు బృందం నిర్వహించారు. పెట్రోల్ వాహనాలలో పోసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను , పెట్రోలుబంకులలో సెల్ ఫోన్ వల్ల జరిగే అనర్థాలు తదితర అగ్నిప్రమాద అంశాలపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ పెట్రోల్ బంకు, హెచ్పి పెట్రోల్ బంకుల సిబ్బంది, ఫైర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.